# TOLET

***- Two Bed Room Family Portions***

***in New Independent House***

*- Area : 1300 sq.ft. each*

*- North/East/West facing portions*

*- North and West Roads*

*- Car Parking*

*- Large Hall , Spacious Rooms and Kitchen*

*- Spacious Balconies and open areas*

*- Best Quality Wooden/Electrical/Sanitary and CP fittings/Flooring/Decorative Lighting etc*

*- Spacious Storage Areas*

***READY FOR OCCUPATION***

Address : (Route Map in Page No.5

Yadlapati's Home ; 1-9-286/2/P

Near Ramnagar Gundu

Vidyanagar ; Hyderabad - 500 044

*Contact : 040 - 27071500 :: Mobile : 9948577517*

సంపుటి : 9
సంచిక : 8
నవంబర్:2009

# రచన ఇంటింటిపత్రిక

204

పేజీలు : 100
వెల :
రూ.25/-

ముఖచిత్రం : వస్తా..! వెళ్లొస్తా...!! మళ్లొస్తా...!!! చిత్రకారుడు : బాలి

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : ?????????????????? 93

## కథలు

చిన్న చిన్న ఆశ - సి.వి. శాస్త్రి 7
కథాపీఠం కథ::అమ్యూజింగ్స్-ఎ. పుష్పాంజలి 12
ఓ కావ్య కథ - లత కందికొండ 20
తప్పు తాళం కప్పదే
- ఆదూరి వెంకట సీతారామమూర్తి 24
పాడుం డబ్బాలో దోమ-మూలా రవికుమార్ 30
మానవ ప్రయాణం- వారణాసి నాగలక్ష్మి 33
బీటలు - డా. ఎ.సుబ్బారావు 47
కథాప్రహేళిక కథ :: ఇట్లు..మీ..నేను
- అనాసపురపు కళ్యాణి 55
దేవుడూ - దెయ్యమూ - లక్ష్మీరాఘవ 68
కంచి గరుడ సేవ - వసుంధర 70
కథాపీఠం కథ :: కిడ్నాప్ - 'సి.సి.' 75
లోకాంతరం - శ్రీవిరించి 82
సీతాయణం -ఇంద్రగంటి శ్రీనివాసశాస్త్రి 86

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 204
నిర్వహణ : డా॥ ఎస్. సురేంద్ర 8
సాహితీ వైద్యం – వసుంధర 39
రచనాసమీక్ష 90

## సీరియల్ రచనలు

రాధాకళ్యాణం
- *అల్లాడ స్నేహలత* 59

## విశేష రచన

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' కి ముందుమాట
- *చెలం* 64

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు.....**
**బాలి ; 'కుంతి' ; వనమాలి ; పాలెపు బుచ్చిరాజు ;జాన్సన్ చోరగుడి ; సీతాసత్య ;భమిడిపాటి గౌరీశంకర్ ; కె.వానవదత్త రమణ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

*సంపాదకుడు*
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ఏదైనా రచన చేసినప్పుడు తోటివారికి చూపించి అభిప్రాయం, సూచనలు తీసుకోవడం పరిపాటి. ఆ రచనని పుస్తకరూపంలో తెస్తున్నప్పుడు కావలసినవారిచేతగానీ, పెద్దలచేతగానీ ముందుగా చదివించి వారి అభిప్రాయాల్ని 'ముందుమాట'గా ప్రచురించడం కొన్ని దశాబ్దాలుగా జరుగుతూ వస్తోంది. అలాంటి ముందుమాటలు ఎన్నో ఆ రచనలంతగానూ సుప్రసిద్ధాలు.

రాను రాను ముందుమాటలు గడ్డపెరుగుతనాన్ని కోల్పోయి నీళ్లమజ్జిగలా తయారయ్యాయి – చాలా వరకూ! రచనలు ఎలా వున్నా ముందుమాటలు అతిశయోక్తులతో ఆకాశానికెత్తేస్తూ ఉంటూ వస్తున్నాయి. ఈ ధోరణి పెడమార్గం పడుతోందన్నది కొందరు పెద్దల అభిప్రాయం. అందుకేనేమో లబ్ధప్రతిష్టులైనవారు ముందుమాటలు రాసిపెట్టమన్నవారికి మృదువుగా అనేకానేక కారణాలు చెప్పి ఆ బాదరబందీ నుంచి తప్పించుకుంటున్నారు. అందరూ అలా అని కాదు. సహేతుకంగా మంచీ, చెడూ స్పష్టంగా విడదీసి విశదంగా రాస్తున్నవారూ ఉన్నారు. కేవలం రొడ్డకొట్టుడు ముందుమాటలు చదివినప్పుడు ఈ ఆలోచనలు రాక మానవు.

'ముందుమాట' అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది చెలంగారు. 'మహాప్రస్థానం'కి ఆయన రాసిన దానిని 'యోగ్యతాపత్రం'గా ప్రచురించడంలోనే దాని ఔచిత్యం మనకు బోధపడుతుంది.

ప్రారంభంలో –



అని చెబుతూ,

మధ్యలో –



అని కితాబిచ్చి.

చివరగా –



అంటూ ముగిస్తారు చెలం.

'ఇదంతా చెలం గొడవ' అన్నా దానికీ, ఆ గ్రంధానికీ ఎలా పొసగిందో పూర్తి పాఠం చదివితేగానీ అర్థం కాదు. అందుకే ఈ సంచికలో దాన్ని పునఃప్రచురిస్తున్నాం. 70 ఏళ్ల క్రితంనాటి మాటలు ఈనాటికీ నవనవలాడుతూండడం ఆ ఇద్దరి మహామహుల ప్రజ్ఞాపాటవాలకి ప్రతీక!

**204**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

ROUTE MAP TO

# Yadlapati's Home ; 1-9-286/2/P
## Near Ramnagar Gundu
## Vidyanagar ; Hyderabad - 500 044




**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్ధ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అక్టోబర్, 2009 'రచన'లో ప్రచురింపబడిన –* **మార్నోసెట్ : మౌనప్రవాస్ ; రాముడొచ్చాడు : దువ్వూరి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

*– సంపాదకుడు*

## సంక్రాంతి సంచికలో ప్రారంభం!



సీరియల్

# ఉల్లాసంగా... ఉత్సాహంగా...

వసుంధర

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)

24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)

36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)

48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)

60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)

100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)

జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :............................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

............................................................

............................................................

............................................................

............................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs............................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

204

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ............................................................

# కంచి గరుడ సేవకులు

**నే**ను కబుర్లు బాగా చెబుతాను.

మా ఇంటికొచ్చినవాళ్ళందరూ, "మీవాడు పెద్దయ్యాక గొప్ప రచయిత ఔతాడు" అనేవారు.

రచయిత కావాలంటే పెద్దవ్వాలేమోనని అప్పుడను కున్నాను.

కాలేజిలో చేరాక తెలిసింది - చాలామంది ప్రముఖులు చిన్నప్పట్నించే కథల్రాసారని. ఆలస్యమైతే అయిందిలే అని అప్పటికప్పుడో కథ రాసి ఓ పత్రిక్కి పంపితే తిరుగుటపాలో వెనక్కొచ్చింది. దాన్నే మరో పత్రిక్కి పంపాను. అక్కడా అంతే అయింది. అలా నాలుగైదు పత్రికలు తిప్పి పంపాక - "ప్రస్తుతం రాస్తున్నవాళ్ళంతా హేమాహేమీలు. వాళ్ళు తప్పుకునేదాకా ఏ పత్రికా నా కథలకేసి చూడదు" అనిపించింది. అందుకని నా కథను కాలేజి మాగజైన్ కిచ్చాను.

మాగజైన్ చూసే ఫిజిక్సు లెక్చరర్ నా కథను వెనక్కిచ్చి, "చాలా కథలొచ్చాయ్. అన్నీ వేయలేంకదా" అన్నాడు.

మాగజైనొచ్చాక అందులో కథలుపడ్డ నలుగురు రచయితలనీ కలుసుకుంటే - వాళ్ళు హైస్కూలు దశ నుంచీ రాస్తూ క్రమంగా రచనాశక్తిని మెరుగుపర్చు కున్నారని అర్థమైంది. వాళ్ళు తప్పుకునే దాకా మాగజైనులో నా కథలకు అవకాశం రాదు. కానీ వాళ్ళూ నేనూ కాలేజి నుంచి ఒకేసారి తప్పుకున్నాం.

చదువైంది. పెళ్ళైంది. ఉద్యోగం వచ్చింది పొరుగు రాష్ట్రంలో. చేరి మాసమైనా తిరక్కుండా - అక్కడ తెలుగు అసోసియేషను సెక్రటరీ సుబ్రహ్మణ్యం నన్ను కలుసుకుని - ప్రవాసాంధ్రులకు అసోసియేషనెంత ముఖ్యమో వివరించి అసోసియేషన్లో చేరమన్నాడు. చందా ఏడాదికి యాభై రూపాయలే అని తెలిసినా - ఆలోచించి చెబుతానని తర్వాత ఆఫీసులో నా కొలీగ్ వీరభద్రాన్ని సంప్రదించాను.

"ఊరూపేరూ లేని సుబ్రహ్మణ్యం వేదికనెక్కడం కోసం అసోసియేషన్ సెక్రటరీ అయ్యాడు. తన కనెక్షన్లు పెంచుకున్నాడు. తనవాళ్ళందరికీ సన్మానాలు చేయిస్తున్నాడు. మన డబ్బుతో తను పేరు తెచ్చుకుంటున్నాడు. అతడు తప్పుకునేదాకా అసోసియేషన్‌కి మోక్షం లేదు. అతడుండగా అసోసియేషన్లో చేరకు" అన్నాడు వీరభద్రం.

ఆ మాటలు కొట్టిపారేసేవాణ్ణే - కానీ ఆ సాయంత్రం ఇంటికెళ్ళేక నా భార్య దమయంతి, "మన తెలుగు అసోసియేషన్‌కి పదేళ్ళు నిండాయని - ఓ సావనీరు తెస్తున్నారుట. దానికి మన పక్కింటి జానకి కవిత సెలక్టయింది. దానికి మీరూ ఓ కథ రాయకూడదూ?" అంది.

జానకి భర్త తెలుగు అసోసియేషన్ మెంబరు. మెంబరు కాని వాళ్ళ కథ వేసుకోరన్న అనుమానంతో నేను వెంటనే సుబ్రహ్మణ్యాన్ని కలుసుకుని అసోసియేషన్లో మెంబరుషిప్పు తీసుకుని - అప్పుడు సావనీరుకి నా కథ ఇచ్చాను.

"సావనీర్ విషయంలో అన్ని నిర్ణయాలూ మా ఎడిటర్ పవన్‌వి" అంటూ నా కథ తీసుకున్న సుబ్రహ్మణ్యం వారం తర్వాత కథ వెనక్కిచ్చి, "స్థలాభావంట. సారీ!" అనేసాడు.

ఇంటికెళ్ళి ఉక్రోషమంతా దమయంతిపై చూపించాను. నా మనఃస్థితి అర్థం చేసుకున్న ఆమె - తప్పు తనదని ఒప్పుకుని సారీ చెప్పి కళ్ళనీళ్ళు పెట్టుకుంది. జాలేసి నేనూ తనని కాస్త సముదాయించాను.

నేను స్థిమితపడ్డానని నమ్మకం కుదిరాక, "మీరు తిట్టారు. తప్పు నాదనుకుని సారీ కూడా చెప్పాను. వాళ్ళు మీ కథ వెనక్కిచ్చారు. లోపం మీ కథదనుకున్నారా?" అంది.

ఆ కథని పూర్వం కొన్ని పత్రికలు, కాలేజీ మాగజైను తిప్పికొట్టాయి. ఇప్పుడు సావనీరు. లోపం కథదేనేమో! కానీ ఆ విషయం ఎవరు చెబుతారు?

వసుంధర

దమయంతినడగడానికి పురుషాహంకారం అడ్డొచ్చింది. ఆఫీసులో వీరభద్రాన్నడిగాను. అసోసియేషన్ పట్ల ఉన్న తిరస్కారభావం వల్ల అతడైతే తప్పక నా కథను మెచ్చుకుంటాడనిపించింది.

నా అంచనా తప్పలేదు. అతడు నా కథ చదివి రావిశాస్త్రి కంటే గొప్పగా రాసానని మెచ్చుకుని, "సుబ్రహ్మణ్యం డబ్బు మనిషి. నీ పక్కింటి సూర్యం సోవనీరుకి ముప్పై వేల రూపాయల అడ్వర్టైజ్‌మెంట్సు తెచ్చాడు. అందుకని అతడి భార్య కవిత సోవనీర్లో సెలక్టైంది. నేనైతే యాభై వేలకు అడ్వర్టైజ్‌మెంట్సు తెచ్చి - నా కథేకాక నీ కథ కూడా సోవనీర్లో పడేలా చేయగలను. కానీ నాకది సిగ్గుచేటు. నేనే అసోసియేషన్ సెక్రటరీనైతేనా - సోవనీరుకి అడ్వర్టైజ్‌మెంట్సు తెచ్చినవారి రచనలపై నిషేధం విధించేవాణ్ణి!" అన్నాడు.

"మరి నేనిప్పుడేంచేయను? మెంబరుషిప్పు వెనక్కు తీసుకునేదా?" అన్నాను.

"అసలంటూ చేరకపోతేనేమో కానీ ఒకసారి చేరాక విత్‌డ్రా ఐతే అందరితోనూ శత్రుత్వమొస్తుంది. అందుకే అన్నీ తెలిసీ నేనే ఆరేళ్ళుగా మెంబరుగా కంటిన్యూ ఔతున్నాను. అదీకాక మెంబరుగా ఉంటే విమర్శించే హక్కుంటుంది. నేనాపని చేస్తున్నా. నువ్వూ అదే చేయి" అన్నాడతడు.

వీరభద్రం స్ఫూర్తితో నేనో సాయంత్రం సోవనీరు సంపాదకుడు పవన్ ఇంటికెళ్ళాను. రచయితగా, విమర్శకుడుగా తెలుగునాట ప్రముఖుడైన ఆయన నన్ను సాదరంగా ఆహ్వానించి టీ కూడా ఇచ్చి వచ్చిన పని అడిగాడు. వీరభద్రం అన్న మాటలు చెబితే - ఆయన స్పందన సారాంశమిది.

సమాజానికి మంచి చేసేవాళ్ళలో కొందరిది పరోపకారబుద్ధి. కొందరిది గుర్తింపు కోసం తాపత్రయం. ఏదేమైనా మంచి చేయడం గొప్పే!

రాజకీయాల్లో అవినీతి, ఆశ్రిత పక్షపాతం



*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఆహ్లాదకర కథ!

# సీతాయణం

**ఇంద్రగంటి శ్రీనివాస శాస్త్రి**

అనగనగా ఓ సుబ్బారావు.

అనగనగా ఓ సీత.

రెండు జెళ్ల కాదు. ఒక్క జెడ కూడా కాదు. పొట్టి జెడ సీతన్న మాట.

వాళ్ళిద్దరూ ఐ.ఐ.టి.ఢిల్లీలో ఇంజినీరింగులో చేరారు.

కొబ్బరి బొండంలా (!) ఉన్న సీతను చూసి, కోనసీమ గుర్తుకొచ్చింది సుబ్బారావుకు.

అతని తెలుగు వాలకం(?) చూసి నవ్వింది సీత.

"హలో! ఐ యామ్ సుబ్రావ్!" అన్నాడు, రెండు జేబుల్లో చేతులు దూర్చి స్టయిలుగా, తను తెలుగని ఎక్కడ తెలిసిపోతుందోనన్నట్లుగా.

"నా పేరు సీత. అమలాపురం" అని తెలుగులో ఝాడించింది – 'నీ మొహం చూస్తే తెలీటంలేదూ' అన్నట్టు చూస్తూ.

"ఓ! ఐ సీ!" అన్నాడు.

"తెలుగు సినిమాలు చూళ్ళేదా?" అని అడిగింది.

"వ్వాట్!" అని అరిచినంత పనిచేశాడు సుబ్బారావు.

"ఎన్టీఆర్ స్టైల్గా మారువేషంలో ఉండి హిందీలో మాట్లాడితే విలన్ పోల్చుకోలేక పోతాడు. కానీ మనకి తెలిసిపోతుందిగా" అంది.

ఆ దెబ్బకు తెలుగులోకి దిగొచ్చాడు సుబ్బారావు.

చదువుతోపాటే వాళ్ళ స్నేహం కూడా పెరిగిపోయింది.

సుబ్బారావుకు చేగోడీలు, మినప రొట్టె ఇష్టం – అమెరికాలో తెలుగు వాళ్ళలా.

సీతకు బర్గర్లన్నా, పిజ్జాలన్నా ప్రాణం – తెలుగింటి ఆడబడుచులా.

కర్ణాటక సంగీతమంటే సుబ్బారావు చెవి కోసుకుంటాడు.

సీత పాప్ మ్యూజిక్ చెవికి తగిలించుకుని తిరుగుతూ ఉంటుంది.

అయినా వాళ్ళ రుచులూ, అభిరుచులూ ఉగాది పచ్చడిలా కలిసిపోడానికి వేరే కారణం ఉంది. అదేమిటంటే – సుబ్బారావు అర్ధరాత్రి దాకా తన రాతకోతలన్నీ (ఎస్సైను స్టెమెంటులు) పూర్తిచేసి, ఆ తరువాత అవన్నీ కాపీ చేసేవాడు సీత కోసం.

అలా వాళ్ళ చదువైపోయింది. ఎవరి దారిన వారు వెళ్లాల్సిన సమయం వచ్చింది.

సుబ్బారావు, సీత ఓ రోజు కరోల్బాగ్లో లాస్ట్మినిట్ షాపింగు చేద్దామని వెళ్లారు.

రోజూ జీన్స్, పంజాబీ డ్రెస్సుల్లో ఉండే సీత, ఆ రోజు చీరలో కనిపించేసరికి, "నీ చీర బావుంది" అని వెంటనే, "ఆ! కాదు!.... ఈ చీరలో నువ్వు బావున్నావు" అన్నాడు సుబ్బారావు.

అతని కంగారు చూసి సీత నవ్వింది.

ఎటు చూసినా జనం – ఒకళ్ళనొకళ్ళు తోసుకుంటూ. చుట్టూ పొల్యూషన్....... అయినా, ఇవేవీ పట్టించుకునే స్థితిలో లేరు వాళ్ళిద్దరూ. ఏదో వెన్నెల్లో తిరుగుతున్నట్టుంది వాళ్ళకు. అక్కడికెందుకొచ్చారో కూడా మరచిపోయారు. ఎదురుగా ఉన్న 'కరేలా' రెస్టారెంటులోకి దూరారు. కార్నరు సీటు వీళ్ళ కోసమేనన్నట్టు ఖాళీగా ఉంది.

ఎదురెదురుగా కూర్చున్నారు ఒకళ్ల కళ్ళల్లోకి ఇంకొకళ్లు చూసుకుంటూ.

వెయిటరు వచ్చాడు ఆర్డరు కోసం.

"హమ్ సోచేంగే" అన్నాడు సుబ్బారావు, రాజీవ్ స్టయిల్లో.




వెయిటరు వస్తున్నాడు. కొంతసేపు నిలబడి వెళ్ళిపోతున్నాడు. అలా పన్నెండో సారి వచ్చి, 'సార్' అన్నాడు.

సుబ్బారావు అతనికేసి మౌనగంభీరంగా చూశాడు, పీ.వీ. నరసింహారావు ముద్రలో ఇంకా ఏ నిర్ణయం తీసుకోలే దన్నట్టు.

వెయిటరు అర్థంకాక వెళ్లిపోయాడు.

మళ్ళీ ఇద్దరూ చూసుకుంటున్నారు.

వెయిటరు మళ్ళీ వచ్చి, "సార్.......!!!!" అన్నాడు.

ఈసారి సుబ్బారావు, "ఏక్ ప్లేట్..." అని ఆగాడు.

వెయిటరు కొంతసేపు చూసి ఇదేదో వాజ్‌పేయి అందాజ్ అనుకుని వెళ్ళిపోయాడు.

కొంతసేపటికి మళ్ళీ వచ్చాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



ప్రత్యేక రచన



# 'రచన' శాయి

**అ**ది 1998 జూన్ నెల అని గుర్తు – అర్ధరాత్రి – సున్నా గంట దాటి ఉంటుంది.

*'పురేయ్ నాన్నగారూ! ఫోన్...'* అంటూ మా చిన్నబ్బాయి బలవంతంగా నిద్రలేపి రిసీవర్ చెవి దగ్గర నొక్కిపెట్టేడు. నిద్ర మత్తులో 'అలో' అనగానే 'వంగూరి చిట్టెన్ రాజునండీ....హ్యూస్టన్ నుండి పిలుస్తు న్నాను' అంటూ సాగదీస్తున్న మాటలు సప్తసముద్రాల కావలి నుంచి విన్పిం చేయి. *'ఈ పిలవడాలేవిఁటి? పెళ్ళికో, పేరంటానికో అన్నట్టు'* అని లోపల్లోపల ఇంచుక చిరాకుపడ్తూ, 'చెప్పండి' అన్నాను.

నిజంగానే పేరంటానికి పిలుపు అది!

'మీ *'రచన'* చూస్తుంటాను. అమెరికా రచయితల కథలూ గట్రా ప్రచురిస్తూ బాగా షేవ్ .......... సేవ చేస్తున్నారు. మా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రప్రథమ తెలుగు సాహితీ సదస్సు ఆగస్టులో అట్లాంటాలో జరపబోతున్నాం. దానికి మిమ్మల్ని రమ్మని పిలవడానికి కాల్



చేస్తున్నాను' *(ఇవే మాటలు కాదేమో... కాని అర్థం ఇదే!)* అవటాని అన్నారు.

'అయ్యా! నేను ఉపన్యాసాలివ్వలేను. పాటలు పాడలేను. డాన్సు చేయలేను. గారడీలు అసలే రావు. ఎందుకు ఉత్సవ విగ్రహంలా రావడం? మంచి వక్త అయిన సాహితీవేత్తను పిలిస్తే బావుంటుంది. అయినా హరిశ్చంద్రుడు పడినన్ని కష్టాలు పడుతూ 'రచన'ను ఒంటిచేత్తో నడిపించడానికి తంటాలు పడ్తున్నాను. నన్నక్కడికి తీసుకెళ్ళి త్రిప్పి పంపడానికి ఓ లక్షో, ఓ కోటో రూపాయలు ఖర్చు చేసే బదులు ఆ సొమ్మును 'రచన' నిర్వహణకు అందజేస్తే మంచి సాహిత్యసేవ చేసినవారవుతారు' అంటూ తస్మదీయ గోడు నిద్ర మత్తులోనే విన్నవించుకున్నాను.

రాజుగారు గదా – పట్టవదలని విక్రమార్కమహారాజులా, 'మీర్చెప్పిన విషయం వేరే ఆలోచిస్తాను. మీర్రండెమిరికా' అంటూ ఓ అరగంటసేపు బొట్టు పెట్టకుండానే సాహిత్య పేరంటానికి పిల్చేరు.

మనమేనా తక్కువ తిన్నది అని నా పట్టు మీద నేనుండి మళ్ళీ నా రికార్డు వినిపించాను.

చివరాఖరికి 'కాల్' చేస్తున్న 'కార్డ్' అయిపోయిందేమో కాల్ ముగిసింది.

అదీ – వంగూరి చిట్టెన్ రాజుగారితో తొలి సంభాషణా పరిచయం!

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*





Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (O) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 29. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 36. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 41. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 42. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 47. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | యవనిక | వై.యస్.లత కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** వద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్-500044




కవన-శర్మగారి వ్యక్తిగత, వృత్తిగత, ప్రవృత్తిగత విశేషాలు
సైజు : 1/8 డెమీ : పేజీలు : 32 : వెల : అమూల్యం!
(కవన-శర్మగారి పుస్తకాలు 'వాహిని' ద్వారా తెప్పించుకుంటే ఇది ఉచితం!)




మూడు తరాల జీవితాల్ని కాచివడబోసిన
హాస్యభరిత రచనాతోరణం!
సైజు : 1/8 డెమీ : పేజీలు : 225 : వెల : రు.150/-




వివిధ విషయాల మీద హాస్యభరిత ఇకిలింపుల చిరుజల్లులు
సైజు : 1/8 డెమీ : పేజీలు : 94 : వెల : రు. 50/-




యువతీయువకుల జీవితాల్లోని ముఖ్యమైన
మూడు దశలను సమ్మోహనంగా చిత్రించిన కథలు!
సైజు : 1/8 డెమీ : పేజీలు : 320 : వెల : రు.150/-